వినాయక చవితి సందర్భంగా TAGB ఈ పత్రిక సరికొత్త హంగులతో మీ ముందుకు రాబోతోందని తెలియ చేయటానికి సంతోషిస్తున్నాము. తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా ఈ-పత్రిక వెలుగుతూ చదువరులకు జ్ఞానవినోదాలని సమపాళ్ళలో పంచాలని మా సదాశయం. అందుకు అనుగుణమైన రచనలకు ఇదే మా హృదయపూర్వక ఆహ్వానం! మీరందరూ మీ సృజనాత్మకతకు పదునుపెట్టి కథలు, కవితలు, చమత్కారాలు, చెణుకులు, ప్రసంగాలు, వ్యాసాలు మాకు పంప గోరుతున్నాము.

**రచనలు లేదా సంకలనాలు పంపేక్రమంలో ఈ క్రింది నియమాలను పాటించమని మనవి:**

ఎంచుకున్న విషయం ఏదయినా ప్రవాసాంధ్రుల దృష్టికోణం నుంచి చెప్పగలిగితే మేలు. కథలు, కవితలు, ప్రముఖులతో మాటలు, పాటలు, వ్యాసాలు, ప్రసంగాలు, మంచి అనువాదాలు, అద్భుతమైన అనుభవాలు, సాధించిన విజయాలు, అందుకున్న సత్కారాలు, చూసివచ్చిన వింతలు, అల్లిబిల్లి పొడుపు కథలు, తికమకపెట్టే ప్రహేళికలు....ఏదైనా సరే వ్రాయండి, పంపండి.

**ప్రత్యేకం:** ఎవరైనా ఉత్సాహవంతులు కావాలనుకుంటే ఒక శీర్షికను స్వయంగానో లేదా గొలుసుకట్టుగానో (తాము మొదలు పెట్టి తరువాత ఆ బాధ్యతను ఇతరులకు ఇచ్చి)నిర్వహించవచ్చు.

**యువ విభాగం:**

- TAGB యువజనసంఘ సభ్యులు పంపే రచనలు ముందుగా పరిగణించబడతాయి. వీరి కుటుంబసభ్యులు కూడా రచనలు పంపవచ్చు (వయోపరిమితి =<17 సం.)

- రచనలు తెలుగులోకానీ ఆంగ్లంలోకానీ వుండాలి

- రెండు పేజీలకు మించరాదు

**పెద్దల విభాగం:**

- రచనలు తెలుగులో రాయమని మనవి. తెలుగులో రాయ లేనివారు ఆంగ్లంలో కూడా పంపవచ్చు.

- రెండు పేజీలకు మించరాదు

- TAGB సంఘ సభ్యులు పంపే రచనలు ముందుగా పరిగణించబడతాయి. వీరి కుటుంబసభ్యులు కూడా రచనలు పంపవచ్చు. ప్రాధాన్యత మాత్రం TAGB సభ్యుల రచనలకే వుంటుంది.

**విశేషసూచనలు:**

-అన్ని రచనలు Word format లో మాకు ఈ-మెయిలు ద్వారా మాత్రమే పంపాలి- epatrika@tagb.org

-ప్రచురణకు తీసుకునే రచనలపై తుదినిర్ణయం సంపాదకవర్గానిదే. అవసరమైనప్పుడు రచనల్లో మార్పులు చేర్పులు చేసే లేదా సూచించే హక్కు కూడా వీరికి వుంటుంది.

-రచనలతో పాటు విధిగా మీ పూర్తిపేరు, చిరునామా, TAGB సభ్యత్వ వివరాలు (TAGB membership ID), యువత వారి వయస్సు, తరగతి వివరాలు జతపరచాలి

-కలంపేరుతో వ్రాసేవారుకూడా పై వివరాలు జతపరచాలి

-రచనలైతే తప్పనిసరిగా స్వంతరచన అని తెలియజేసే హామీ, సంకలనాలైతే మూలాధార వివరాలు పొందుపరచాలి

-సందేహనివృత్తికి epatrika@tagb.org కి వ్రాయండి

-రచనలు మాకు చేరాల్సిన చివరి తేదీ: **ఆదివారం July 21, 2013**

**- TAGB ఈ-పత్రిక కార్యవర్గం**